## క్లుప్తంగా

### పంటల పరిశీలన



పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం మగ్గిడిలో బుధవారం సోయాబీన్ పంటను మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ పరిశీలించారు. ఏవో మాట్లాడుతూ సోయాబీన్ పంటలో పల్లాకు తెగులు నివారణకు రైతులు 0.3 గ్రాముల ఎసిపేట్ లేదా అసిటామప్రిడ్ మందును లేదా 1.25 గ్రాముల అసిటాప్రిడ్ మందును బైపెంత్రిన్ మందుతో లీటరు నీటిలో కలుపుకుని పిచికారి చేసుకోవాలని సూచించారు. రైతులు చిన్నా రెడ్డి, సుమన్, భూమన్న, భోజారెడ్డి, గంగాసాగర్ పాల్గొన్నారు.

### 'యువతను మోసగించిన బీఆర్ఎస్ ప్రభుత్వం'



ఆర్మూర్‌టౌన్: బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసం చేసిందని కాంగ్రెస్ నాయకుడు గోర్త రాజేందర్ అన్నారు. పట్టణంలోని మున్నూర్ కాపు సంఘంలో బుధవారం ఆర్మూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలో రాగానే రెండు లక్షల ఉద్యోగల భర్తీ చేపడుతుందన్నారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రశాంత్, శశికుమార్, అఖిల్, నవనీత్, మహేష్ పాల్గొన్నారు.

### వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రుద్రూర్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోటగిరి ఉమ్మడి మండల ఆరోగ్య అధికారి గోవర్ధన్ అన్నారు. కోటగిరి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ అసిస్టెంట్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీవో మారుతి, హెల్త్ సూపర్‌వైజర్ సాయి కుమారి పాల్గొన్నారు.

### పశువధశాల నిర్మాణాన్ని నిలిపేయాలి



రుద్రూర్: కోటగిరిలోని గుట్ట ప్రాంతంలో పశువధశాల నిర్మాణం నిలిపి వేయాలని బుధవారం స్థానికులు తహసీల్దార్ ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. కోటగిరి గుట్టపై పురాతన కోటబొమ్మల దేవస్థానం, పక్కనే కోట నరసింహ స్వామి నిలయం ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో పశువధశాలను నిర్మించి తమ విశ్వాసాన్ని కించపరచవద్దన్నారు. నవీన్, కాశీ, శీను, సతీష్ ఉన్నారు.

### సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



రెంజల్: పొలాలకు వెళ్లే మార్గాలను బీటీ రోడ్లుగా మార్చేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తు మండలంలో బుధవారం ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే షకీల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండలంలోని వీరన్నగుట్ట తండాతో పాటు సాటాపూర్ చౌరస్తాలో సంబురాలు చేసుకున్నారు. సర్పంచ్‌లు గణేశ్‌నాయక్, పాముల సాయిలు, మర్ల రమేశ్‌కుమార్, ఎఖార్‌పాష, బైండ్ల రాజు, నాయకులు భూంరెడ్డి, రొడ్డ లింగం, విజయ్‌నాయక్, కిష్టయ్య, రఫీక్, భూమేష్, బాబు నాయక్, జాదవ్ రాజు పాల్గొన్నారు.

### దరఖాస్తు చేసుకోవాలి

బోధన్‌టౌన్(బోధన్): బోధన్ బల్దియా పరిధిలో నోటరీ ద్వారా కొనుగులు చేసిన వ్యవసాయేతర ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి మీసేవ సెంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఖమర్ అహ్మద్ ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.84 ప్రకారం నోటరీ ద్వారా కొనుగోలు చేసిన వ్యవసాయేతర ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. రిజిస్ట్రేషన్‌కు కావాల్సిన పత్రాలను జత పరిచి, వచ్చే నెలాఖరు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# ముకుందా.. ముకుందా..



నందిపేటలో ఉట్టి కొడుతున్న చిన్నారులు



ఆర్మూర్ పట్టణంలో..



మోర్తాడ్ మండలంలో..



ఎడపల్లి శ్రీ మాధవి స్కూల్‌లో శ్రీకృష్ణ, రాధ, గోపికల వేషధారణలో చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థినీవిద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలతో అలరించారు. ముకుందా.. ముకుందా.. కృష్ణ.. అంటూ గోపికల వేషధారణలో బాలికలు నృత్యాలు చేస్తూ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాలల యాజమాన్యాల ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. విద్యార్థులు దాండియ ఆడుతూ.. ఉట్టి కొడుతూ సందడి చేశారు. ఆర్మూర్‌లోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆర్మూర్ ఇస్కాన్ ఆధ్వర్యంలో హరినామ సంకీర్తన , రాధకృష్ణ జూలాన యాత్ర, మహా అభిషేకం నిర్వహించారు.బీఆర్ఎస్ ఆర్మూర్ ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వినీత పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.





ఆర్మూర్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు.. ఆర్మూర్‌లో శ్రీచైతన్య పాఠశాలలో..



రుద్రూర్ వాణి సాహితి విద్యానికేతన్‌లో..



బోధన్ పట్టణంలో..



కామిరెడ్డి గ్రీతిక్ (సాలంపాడ్), సుశాంత్ (పడగల్)



బాల్కొండ మండల కేంద్రంలో..

### అంగన్‌వాడీ టీచర్లను పర్మినెంట్ చేయాలి



నందిపేట్/వర్ని: తమను పర్మినెంట్ చేయాలని కోరుతూ బుధవారం నందిపేట తహసీల్దార్ ఆనంద్ కుమార్‌కు బుధవారం అంగన్‌వాడీ టీచర్లు సమ్మె నోటీస్ అందజేశారు. కనీస వేతనం రూ.24వేలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. లేదంటే ఈనెల 11నుంచి సమ్మె చేపట్టనున్నట్లు హెచ్చరించారు. నాయకురాలు పద్మ, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. అలాగే చందూర్‌లో తహసీల్దార్‌కు మండలంలోని అంగన్‌వాడీలు సైతం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, సమ్మె నోటీస్ అందజేశారు.

### పీజీ పరీక్షల రీవాల్యుయేషన్ షెడ్యూల్ విడుదల

మోపాల్(నిజామాబాద్‌రూరల్): టీయూ పరిధిలో పీజీ పరీక్షల రీవాల్యుయేషన్ షెడ్యూల్‌ను కంట్రోలర్ ప్రొఫెసర్ అరుణ బుధవారం ప్రకటించారు. ఆగస్టులో విడుదల చేసి పీజీ 1, 3, 5, 6వ సెమిస్టర్, రెగ్యులర్ పరీక్షల ఫలితాలను రీవాల్యుయేషన్‌కు ఈ నెల 12వ తేదీలోగా చేయించుకోవాలని పేర్కొన్నారు. ఎంఏ, ఐఎంబీఏ, ఎమ్మెస్సీ, ఎల్ఎల్‌బీ, బీఎల్ఐఎస్సీ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. రీవాల్యుయేషన్ ఒక్కో పేపర్‌కు రూ.500, ఫామ్‌కు రూ.25 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## ఉదయనిధిపై కేసు నమోదు చేయాలి





బోధన్‌లో ఫిర్యాదు చేస్తున్న అడ్లూరి శ్రీనివాస్.. వేంపల్లిలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బోధన్‌టౌన్(బోధన్)/బాల్కొండ: సనాతన ధర్మంపై అనుచిత వాఖ్యలు చేసిన తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌పై కేసునమోదు చేయాలని బీజేపీ, హిందూ వాహిని, ఇతర హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బోధన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రేమ్‌కుమార్‌కు బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. ముప్కాల్ మండలం వేంపల్లిలో హిందూ వాహిని సభ్యులు ఉదయనిధి దిష్టిబొమ్మను దహనం చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు.

## తండాల అభివృద్ధికి నిధులు

రెంజల్: నియోజకవర్గంలోని రెండు గిరిజన తండాల రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.15.90 కోట్లు మంజూరు చేస్తు ఉత్తర్వులు జారీ చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. రెంజల్, నవీపేట్ మండలాల రోడ్లకు త్వరలో మోక్షం లభిస్తుందన్నారు. వ్యవసాయ రహదారుల లింకు రోడ్లను బీటీ రోడ్లుగా మారుస్తున్నట్లు వివరించారు. మండలంలోని వీరన్నగుట్ట తండా నుంచి మౌలాలి తండా వరకు గల నాలుగు కిలోమీటర్ల రోడ్డుకు రూ.3 కోట్లు, బాగేపల్లి తండా నుంచి కాశీగడ్డ తండా వరకు 4 కిలో మీటర్ల రోడ్డుకు రూ.3 కోట్లు, వీరన్నగుట్ట తండా నుంచి సాటాపూర్ తండా వరకు రోడ్డుకు రూ.3.5 కోట్లు, నవీపేట్ మండలం అబ్బాపూర్ తండా - అబ్బాపూర్ గ్రామ రోడ్డుకు రూ.1.5 కోట్లు, నవీపేట్ మండలం ఫకీరాబాద్‌తండా–మట్టయ్యఫారం తండా రోడ్డుకు రూ.2.4 కోట్లు, దర్యాపూర్ తండా– విఠలేశ్వరతండా రోడ్డుకు రూ.2.5 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. సర్పంచ్‌లు జాదవ్ గణేశ్, మర్ల రమేశ్‌కుమార్, రాజు, సాయిలు, ఎఖార్‌పాష, బీఆర్ఎస్ నాయకులున్నారు.

### ఆశావర్కర్లకు కిట్ల అందజేత



రెంజల్(బోధన్): జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ కింద ప్రభుత్వం సరఫరా చేసిన గృహ ఆధారిత నవజాత శిశు సంరక్షణ కిట్‌లను డాక్టర్ వినయ్‌కుమార్ మండలంలోని ఆశ కార్యకర్తలను అందజేశారు. బుధవారం రెంజల్ ఆస్పత్రిలో సమావేశం ఏర్పాటు చేసి కిట్ వినియోగంపై అవగాహన కల్పించారు. నవజాత శిశువుల మరణాలను తగ్గించేందుకు వీటిని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. హోమ్ బేస్డ్ న్యూ బోర్న్‌కేర్(హెచ్‌బీఎన్‌సీ) కిట్‌లో వెయింగ్ మిషన్, టార్చ్‌లైట్, బేబీటైమర్, బేబీబెడ్, బ్లాంకెట్ మొదలగు వస్తువులు ఉంటాయని వివరించారు.

### ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్‌లోని కాంతి హైస్కూల్‌లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డిని పాఠశాల సిబ్బంది సన్మానించారు. డైరెక్టర్లు హిమారాణి, శశాంక్, నిఖిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయురాలికి సన్మానం**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని మహిళా గురుకుల డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ ఎస్. సుజాత రాష్ట్రస్థాయి ఉత్తమ అధ్యాపక పురస్కారం అందుకుంది. ఈసందర్భంగా కళాశాల సిబ్బంది బుధవారం సుజాతను సత్కారించారు. ప్రిన్సిపాల్ ధనవేణి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

**వర్ని మండలంలో..**

వర్ని: మోస్రా మండలంలో ఏడుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీపీ పిట్ల ఉమా, ఎంఈవో శాంత కుమారి, ఎంపీడీవో పుట్టా భారతి, జెడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల





కౌల్పూర్‌లో గర్భిణులకు సీమంతాలు చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది.. ఆచన్‌పల్లిలో..

నందిపేట్/నవీపేట/వర్ని/బోధన్ రూరల్: పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల సాధ్యపడుతుందని ఐసీడీఎస్ అధికారులు పేర్కొన్నారు. నందిపేట్, నవీపేట, వర్ని, బోధన్ మండలాల్లో బుధవారం ఐసీడీఎ స్ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆచన్‌పల్లి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మైత్రి సౌజన్య పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. నవీపేట మండలంలోని ఫకీరాబాద్ గ్రామంలో సీడీపీవో స్వర్ణలత, చందూర్ మండలంలోని ఘన్‌పూర్‌లో సూపర్‌వైజర్ మమత ,నందిపేట మండలంలోని కౌల్పూర్ గ్రామంలో సూపర్‌వైజర్ రేఖ తల్లిపాల ప్రాముఖ్యత, పిల్లల్లో పోషకాహార లోపం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గ్రామాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అలాగే చిన్నారులు, గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

### అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

భీమ్‌గల్: 18ఏళ్లు నిండిన అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిణి చిత్రమిశ్రా పేర్కొన్నారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆమె రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలని పార్టీల నాయకులకు సూచించారు. కార్యాక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నిధులు మంజూరు



వేల్పూర్: వేల్పూర్, ఏర్గట్ల, మోర్తాడ్, మెండోరా మండలాల్లో వివిధ గ్రామాల కుల సంఘాల నిర్మాణానికి సుమారు రూ.1కోటి నిధులు మంజూరైనట్లు మంత్రి ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద నిధుల మంజూరు ఉత్తర్వులను ఆయా గ్రామాల వారికి అందజేశారు.

## సంక్షిప్తం

**బీఆర్ఎస్ బూత్ స్థాయి సమావేశాలు**



నవీపేట: మండలంలోని నాగేపూర్, ఫకీరాబాద్, కోస్లి, అబ్బాపూర్ (బి), మట్టయ్య ఫారం గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు బూత్ స్థాయి కమిటీ సమావేశాలు నిర్వహించారు. పార్టీ బలోపేతానికి ఎమ్మెల్యే షకీల్ ఆదేశాల మేరకు ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తొమ్మిది ఏళ్లలో ఎమ్మెల్యే చేసిన పనులను వివరించారు. నాయకులు దొంత ప్రవీణ్, అల్లం రమేష్, ప్రదీప్‌రావు పాల్గొన్నారు.

**విద్యార్థులకు వైద్య పరీక్షలు**



బాల్కొండ: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు.

**యాదాద్రికి తరలిన మిర్దాపల్లి గ్రామస్తులు**

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం మిర్దాపల్లి గ్రామస్తులు బుధవారం యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రానికి వెళ్లారు. ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సొంత ఖర్చులతో ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేయగా, గ్రామస్తులు యాదాద్రికి వెళ్లారు.

**జెడ్పీ చైర్మన్‌కు సన్మానం**

మాక్లూర్: మండలంలోని మెట్టు గ్రామం వీడీసీ సభ్యులు బుధవారం జెడ్పీ చాంబర్‌లో చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావును కలిసి సన్మానించారు. కొత్తగా జీపీ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ, వారు అధికారిక పత్రాన్ని చైర్మన్ ద్వారా అందుకున్నారు. అలాగే జీపీ భవనం నిర్మాణానికి నిధులు ఇప్పించాలని కోరారు.

**స్నానపు గదుల నిర్మాణానికి భూమిపూజ**

వర్ని: మోస్రా మండలంలోని చింతకుంట శివారులో ఉన్న సిద్ధులగుట్ట ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం స్నానపు గదుల నిర్మాణానికి బుధవారం ఎంపీపీ పిట్ల ఉమా శ్రీరాములు భూమి పూజ చేశారు. నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి చేయూత**

బాల్కొండ: మెండోరా మండలం సావెల్ గ్రామానికి చెందిన నేల్ల శేఖర్, ఆయన సతీమణి సత్తెమ్మ కొన్నేళ్ల క్రితం మృతి చెందారు. దీంతో వారి కుమార్తె, కుమారుడు రాజ్యాలక్ష్మీ, రాజేశ్‌లు అనాథలవడంతో బుధవారం కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్‌రెడ్డి వారి పేరుమీద రూ.25వేలు బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేశారు.

**క్రీడా పరికరాల అందజేత**



బాల్కొండ/మోర్తాడ్: మెండోరాలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్ అధినేత ఏనుగు దయానంద రెడ్డి క్రీడా దుస్తులు, పరికరాలను అందజేశారు. మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా పరికరాలను ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ గడ్డం చిన్నారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు ఆస్మా పంపిణీ చేశారు.

**బీమా చెక్కు అందజేత**

బాల్కొండ: మెండోరా మండలం దూదిగాం గ్రామానికి చెందిన పవార్ విజయ్ కొన్ని నెలల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి బుధవారం ఎస్‌బీఐ బ్యాంకు ఆధ్వర్యంలో రూ. 20లక్షల బీమా చెక్కును అందజేశారు.

**'మేరీ మాటి– మేరా దేశ్'ను విజయవంతం చేయాలి**



వర్ని: ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా 'మేరీ మాటి– మేరా దేశ్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోవురు సర్పంచ్ నరేందర్ సూచించారు. పంచాయతీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మోస్రా ఉప సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, తండా సర్పంచ్ మెనిబాయి, నాయకులు భూపాల్‌రెడ్డి, స్వామిగౌడ్, సాయిలు, హనుమాండ్లు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

### పశువులకు టీకాలు



మాక్లూర్: మండలంలోని మదన్‌పల్లి, మదన్‌పల్లి తండాలలో బుధవారం మండల పశువైద్యాధికారులు ఉమా సహేర్, కిరణ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో సిబ్బంది పశువులకు గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాలను వేశారు. సర్పంచ్ శంకర్‌గౌడ్, ఎంపీటీసీ ఒడ్డెన్న, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానం



బాల్కొండ: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అండగా ఉంటామని ముప్కాల్ మండలం నల్లూర్ గ్రామ మాదిగ సంఘ సభ్యులు తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మానం ప్రతిని బుధవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సామ వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సత్యనారాయణకు అందజేశారు.

## పట్టు తప్పిందో అంతే సంగతి!



పోచంపాడ్ వద్ద ప్రమాదకరంగా పనులు చేస్తున్న కార్మికులు

బాల్కొండ: మెండోరా మండలం పోచంపాడ్, సోన్‌పేట్ గ్రామాల మధ్య కాకతీయ కాలువపై నిర్మిస్తున్న వంతెన పనుల్లో ఎలాంటి రక్షణ లేకుండ కార్మికులతో పనులు చేపడుతున్నారు. వంతెన సైడ్‌వాల్స్ నిర్మాణంలో సేఫ్టీ బెల్ట్‌లు లేకుండా కార్మికులు వేలాడుతూ పనులు చేపడుతున్నారు. గతంలో వరద గేట్ల మరమ్మతుల్లో ఓ కార్మికుడు దుర్మరణం పాలైనా ప్రాజెక్ట్ అధికారులు గుణపాఠం నేర్వలేదు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

| సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లీష్ |
|---|---|



పీబీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

| | |
|---|---|
| స్క్రీన్-1 - | జైలర్(తెలుగు)- 09.50, 10.10 జవాన్(హిందీ)- 4.00 |
| స్క్రీన్-2 - | మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40 |
| స్క్రీన్-3 - | ఖుషి - 11.15, 2.40, 6.05, 9.30 ఖుషి (తెలుగు) 6.05, 9.30 |
| స్క్రీన్-4 - | జైలర్(తెలుగు)- 11.00, 2.35, జవాన్(హిందీ)- 6.10, 9.45 |